నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

గురువారం 16 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 16, 2023

ADILABAD

పేజీలు : 8
PAGES





ఆదిలాబాద్‌లో ప్రజా ఆశీర్వాద యాత్ర ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న



ఇచ్చోడలో సీఎం కేసీఆర్ ప్రచార సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న అభ్యర్థి అనిల్ జాదవ్, మాజీ ఎంపీ నగేశ్



ఆదిలాబాద్‌లో ముస్తాబైన ప్రజా ఆశీర్వాద సభా వేదిక

-4లో..

# ప్రజానేత.. ప్రచార యాత్ర..

## నేడు ఆదిలాబాద్ జిల్లాకు గులాబీ బాస్ కేసీఆర్

**ప్రజా హృదయనేత, ప్రగతి ప్రదాత, సీఎం కేసీఆర్** ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు(గురువారం) ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో నిర్వహించనున్న 'ప్రజా ఆశీర్వాద యాత్ర'లో పాల్గొని ప్రసంగించనున్నారు. కేసీఆర్ ఉదయం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు ఆదిలాబాద్ జిల్లాకేంద్రానికి చేరుకొని.. డైట్ కళాశాల మైదానంలో నిర్వహించే సభలో పాల్గొంటారు. అనంతరం బోథ్ నియోజకవర్గంలోని ఇచ్చోడ మండలంలో నిర్వహించే సభలో పాల్గొని ప్రసంగిస్తారు. ముఖ్యమంత్రి సభ కోసం అభ్యర్థులు జోగు రామన్న, అనిల్ జాదవ్ సర్వం సిద్ధం చేశారు. నియోజకవర్గాల్లోని మండలాల నుంచి జనం తండోపతండలుగా తరలిరానుండగా.. వీధులు, కూడళ్లు కటౌట్లు, హోర్డింగ్స్, ఫ్లెక్సీలతో నిండిపోయాయి.

*- ఆదిలాబాద్, నవంబర్ 15(నమస్తే తెలంగాణ)*

- ఆదిలాబాద్, ఇచ్చోడలలో 'ప్రజా ఆశీర్వాద యాత్ర'లు
- రెండు నియోజకవర్గాల నుంచి భారీగా తరలిరానున్న జనం
- ఏర్పాట్లను పరిశీలించిన అభ్యర్థులు రామన్న, అనిల్ జాదవ్
- కటౌట్లు, హోర్డింగ్స్, ఫ్లెక్సీలమయమైన కూడళ్లు, వీధులు

